01ATP25.qxd:01ATP25.qxd 26/10/23 10:34 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 26 అక్టోబర్ 2023 పేజీలు : 04

పీఏబీఆర్ జలాశయాన్ని హంద్రీనీవా నీటితో నింపండి..!

- కలెక్టర్‌కు ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ లేఖ

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

తాగునీటి అవసరాల కోసం పీఏబీఆర్ జలాశయాన్ని హంద్రీనీవా నీటితో నింపాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావులకేశవ్ కోరారు. బుధవారం ఆయన ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసారు. ఉరవకొండ నియోజకవర్గంతోపాటు జిల్లా కేంద్రం, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నాలుగు మున్సిపాలిటీలు, మరో 900 గ్రామాలకు పీఏబీఆర్ జలాశయం నుంచే తాగునీరు సరఫరా అవుతోందన్నారు. ఈ జలాశయాన్ని సాధారణంగా తుంగభద్ర జలాలతో నింపడం అనవాయితీగా వస్తోందని అయితే ఈసారి తుంగభద్ర జలాలు నిర్ధేశిత మేర సరఫరా కాలేదని దీంతో ఆ జలాశయాన్ని నింపడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రస్తుతం డ్యాంలో 2.5 టీఎంసీల మేర మాత్రమే నీరు నిలువ ఉందని అందులో రోజు తాగునీటి ప్రాజెక్టులకు నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. దీనికి తోడు కొంత నీరు లీకేజీ రూపంలో బయటకు పోతున్న పరిస్థితుల్లో డ్యాంలో ప్రస్తుతమున్న నీరు వచ్చే ఏడాది హెచ్ఎల్‌సీకు నీరు విడుదలయ్యేంతవరకు సరిపోవడం కష్టమన్నారు. ఉమ్మడి జిల్లా నీటి అవసరాలతోపాటు ఆ జలాశయం కుడి కాలువ పరిధిలో ఉన్న 42 చెరువులకు నీటిని అందించే అంశాన్ని గుర్తించి పీఏబీఆర్ జలాశయాన్ని జీడిపల్లి జలాశయం ద్వారా హంద్రీనీవా నీటితో నింపాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా నీటి ప్రవాహ ం ఆశాజనకంగా ఉన్న నేపథ్యంలో వాటిని పీఏబీఆర్‌కు తరలించేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. పీఏబీఆర్‌ను నింపే విషయంలో ఏమాత్రం అలసత్వం కొనసాగినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తాగునీటి ఇబ్బందిని ప్రజలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. తీవ్ర వర్షాభావం కొనసాగుతున్నవేళ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నీటిని వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పీఏబీఆర్‌లో నిలువవున్న 2.5 టీఎంసీల నీటి నిలువ భవిష్యత్తు అవసరాలకు సరిపోకపోవచ్చన్నారు. కనుక జీడిపల్లి జలాశయం ద్వారా హంద్రీనీవా నీటితో పీఏబీఆర్‌ను నింపే దిశగా సత్వరమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కోరారు.

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

గృహ ప్రవేశం, వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





వివిధ శుభకార్యాలయాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరైన నూతన వధువరులను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆశీర్వదించారు. రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో చిట్రా శ్రీనివాస్ నూతన గృహ ప్రవేశానికి హ్యాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతపురంలోని తపోవనం రోడ్, నారాయణపురంలో పుష్ప కన్వెన్షన్‌లో జరుగుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి సోదరుడు కాపు గోవిందరెడ్డిగారి కుమార్తె వివాహ వేడుక హాజరై వధువరుల ఆశీర్వదించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

పక్కాగా రీ సర్వే పనులు చేపట్టాలి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:

భూ సమస్యలను శాశ్వితంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్న తరుణంలో జిల్లాలో చేపట్టిన రీ సర్వే పనులను సత్వరమే పక్కాగా చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కోర్టు ఛాంబర్‌లో ఆర్‌డిఓలు, సర్వే అధికారులు, డిఐఓలు ఇతర సర్వే శాఖ సిబ్బందితో రీ సర్వేపనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో మొదటి దశలో 26 గ్రామాలు రెండవ దశలో 51 గ్రామాలు పూర్తికాగా, మిగిలిన గ్రామాల్లో వివిధ దశల్లో రీ సర్వే పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, 20 గ్రామాల్లో నోటిఫికేషన్, డ్రాఫ్ట్‌ల్యాండ్ రిజిస్టర్ జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం రీ సర్వే బృందాలు 125 గ్రామాలలో గ్రౌండ్‌ట్రూతింగ్, వాల్యుయేషన్‌ను ప్రభుత్వ నియమనిబంధనల మేరకు పకడ్బందీగా చేయాలన్నారు. సర్వే దా్వరా భూమి హద్దు మొక్క సమస్యను పక్కాగా నిర్ధారించుకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ వంశీకృష్ణ, ధర్మవరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, సర్వేవ అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పైసా వసూల్ కథనంపై చర్యలు నిల్..!

- పేట్రేగి పోతున్న నల్లచెరువు రెవెన్యూ ఉద్యోగి
- మామూలు ఇవ్వనిదే ఫైల్ కదలదు
- అసైన్‌మెంట్ జాబితాను పరిశీలిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి
- వివాదాస్పద భూమిలో లక్షల్లో ముడుపులు..?
- నూతన ఆర్డిఓ దృష్టి సారించేనా..?

కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నల్లచెరువు రెవెన్యూ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రతి పనికి ఒక రేటు నడుస్తోంది. ఆమేరకు ఇస్తేనే ఫైలు కదులుతోంది, పట్టాదారు పాసుపుస్తకాలు, భూములు ఆన్‌లైన్, సర్వేలు తదితర పనులలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. కార్యాలయంలోని రెవెన్యూ ఉద్యోగి అవినీతి అక్రమాలపై ఆగస్టు 26న పైసా వసూలు కథనం ప్రచురితమైంది. వాస్తవాలను ప్రచురించారని స్వయానా రెవెన్యూ స్థాయి సిబ్బంది చర్చించుకున్నారు. అయితే కథనంపై విచారించి చర్యలు చేపట్టాల్సిన ఓ ఉన్నత ఉద్యోగి ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో రెవెన్యూ ఉద్యోగిలో ఏ మాత్రం మార్పు రాలేదు. కార్యాలయాలకు వివిధ పనుల నిమిత ం వచ్చే వారి వద్ద నుంచి మామూళ్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

పేట్రేగిపోతున్న నల్లచెరువు ఉద్యోగి..

ప్రజా సమస్యలను పరిష్కరిచాల్సిన బాధ్యత వారిపై ఉంది. ముఖ్యంగా రైతన్నలు తీవ్ర వర్షాభావంతో అప్పులు చేసి పంటలు సాగు చేసి వాన జాడ లేక పోవడంతో పెట్టిన పెట్టుబడి నేలపాలైంది. అలాంటి రైతుల సమస్యల పరిష్కరించకపోగా వారు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించకపోగా వారి వద్ద నుంచి అక్రమంగా వసూలు చేస్తూ కార్యాలయంలోని రెవెన్యూ ఉద్యోగి పేట్రేగి పోతున్నారు. బాధ్యతగా ఉండాల్సిన ఆ ఉద్యోగి ఓ ఉన్నత స్థాయి అధికారి అండ దండలతో మరింత స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. కింది స్థాయి సిబ్బందిని బెదిరిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఇంకేముందిలే అన్న ధీమాతో అవినీతి చేస్తూ పబ్బం గడుపుతున్నారు. మండలంలోని వివాదా స్పద భూమిలో తలదూర్చి లక్షల్లో ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ భూమికి సంబంధించిన ఓ పార్టీకి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. మండలంలోని రెవెన్యూ సిబ్బందికి సమీప బంధువు వద్ద 10వేల రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. రెవెన్యూ సిబ్బందిముందస్తుగా కార్యాలయ ఉద్యోగికి తమ బంధువు అని నూతన పట్టాదారు. పాసుపుస్తకానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపినప్పటికీ ఆ రెవెన్యూ ఉద్యోగి ఏ మాత్రం కనికరం లేకుండా కింది స్తాయి సిబ్బందికి తెలియకుండా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి పక్కనున్న గ్రామ పంచాయితీలో భూస్వామి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారన్న ఆరోపణలు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఆ ప్రభుత్వ భూమిలో భూ స్వామికి సహకరించి డబ్బు వసూలు చేసినట్లు సమాచారం. మరికొన్ని గ్రామ పంచాయితీలో ఏ మాత్రం సంబంధం లేనప్పటికీ తలదూర్చి కార్యాలయంలో అన్ని కార్యకలాపాలు అన్ని తమ ద్వారానే నడుస్తున్నాయని, డబ్బులు ఇస్తే తప్పా ఫైల్ కదలదని తెగేసి చెప్పినట్లు ఆ శాఖలోని కింది స్థాయి సిబ్బంది ఒకరు. ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పినట్లు వినకపోతే ఉన్నతాధికారులకు తమపై లేనిపోని విషయాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

అసైన్ మెంట్ జాబితాను పరిశీలిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి :

.ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలను గుర్తించి పట్టాలు మంజూరుకు సిద్ధం చేసింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పూర్తిస్థాయిలో అసైన్‌మెంట్ జాబితాను పరిశ్రలిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయని చర్చించుకుంటున్నారు. అర్హులైన రైతుల వద్ద రెవెన్యూ ఉద్యోగి కందరి దగ్గర ముక్కుపిండి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నూతన ఆర్డిఓ దృష్టి సారించేనా..?

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డిఓ నల్లచెరువు కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై దృష్టి సారిస్తే అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున బయటకు పడతాయని ప లువురు చర్చించుకుంటున్నారు. నూతన ఆర్డిఓ స్పందించి కార్యాలయం రెవెన్యూ ఉద్యో గి అవినీతి అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

వార్త పత్రికలో వచ్చిన కథనం

అభివృద్ధిని విస్మరించిన జగన్

- బాబుతో నేను కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఫ్యాక్షనిస్టు బావాలున్న ఏపీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించి ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్ష సాధింపులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రజలకు తెలియచేశారు. మండల పరిధిలోని వీరప్పగారిపల్లిలో బుధవారం బాబుతో నేను కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆస్థులను ధ్వంసం చేయడమే పరావధిగా పాలన సాగుతోందన్నారు. వైసిపి నాయకులు ఆగఢాలు మితిమీరి పోయాయన్నారు. మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి కడుపుమండి నిరాధారమైన ఆరోపణలతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారన్నారన్నారు. జగన్ అరాచక పాలనకు 2024లో చరమగీతం పాడాలని ప్రజలను కోరారు. చంద్రబాబు అరెస్ట్ చూసి తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలలో భరోసా నింపటానికి తొలిసారిగా నారా భవనేశ్వరి గారు నిజం గెలవాలి పేరుతో బస్సుయాత్రతో ప్రజలను కలుస్తున్నారన్నారు.

టిడిపి నాయకుడు మృతికి నివాళులు అర్పించిన పల్లె : మండల పరిధిలోని కమ్మవారిపల్లికి చెందిన టిడిపి నాయకుడు రత్నశేఖర్‌నాయుడు అనారోగ్య కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పల్లె బుధవారం కమ్మవారిపల్లికి చేరుకుని భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నశేఖర్‌నాయుడు కుటుంబ సభ్యలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాబుతో నేను సైతం కార్యక్రమంలో పల్లె

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

వైద్య రంగానికి ముఖ్యమంత్రి పెద్ద పీట

రేపు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

వాలంటీర్ కుటుంబానికి అండగా ఉంటాం

రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి

4 లో

సత్యసాయి జయంతి వేడుకలకు అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో పుట్టపర్తిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో పార్టీ ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యంగా డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వచ్చే నెల నవంబర్ 23న జరిగే సత్యసాయి బాబా జయంతి వేడుకలు నవంబర్ 18 నుండి ప్రారంభం కానున్నాయన్నారు. అప్పటిలోగా పుట్టపర్తి పట్టణంలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా తగిన నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు, పర్యటకులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పని చేయాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, త్వరలో జిల్లా స్థాయి ఉన్నతాఅధికారుల సమావేశం నిర్వహించి ఏఏ పనులు చేపట్టాలి, వాటికి ఎంత నిధులు అవసరం తదితర వివరాలు నివేదికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా చిత్రావతి పరివాహక ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే పట్టణలోని ప్రధాన కూడలిలో తగిన లైటింగ్ అలంకరణలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి, తిప్పన్న, నాయకులు నారాయణ రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ కమీషనర్ మధుసూధన్ రెడ్డి, డిఇ నరసింహమూర్తి, ఎఇ స్వాతి, నెట్‌క్యాప్ డైరెక్టర్ మాధవ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు భాస్కర్ రెడ్డి, సాయిగీత, అనిత, శంకర్, శ్రీనివాసులు, సతీస్‌నాయుడు, రమణ, రఫి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికెళ్తే అన్నం పెట్టే రైతు నేడు కాఫీ ఇవ్వలేని దుస్థితి..

- కృష్ణా జలాలపై గెజిట్ నోటిషికేషన్ వెనక్కు తీసుకోవాల్సిందే.. - రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మాట్లాడుతున్న రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో కృష్ణా జలాల పున:పంపిణీ, జిల్లా కరువు పరిస్థితులపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతనిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాదా గాంధీ, మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాష మ ఉఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఒకప్పుడు ఎ సమయంలో నైనా గ్రామీణ ప్రాంతాల్లో రైతు ఇంటికి వెళ్లే కడుపు నిండా భోజనం పెట్టి పంపించేవారని అయితే నేడు వైసీపీ హయాంలో అదే రైతు కనీసం కప్పు కాఫీ సైతం ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాడని ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. అతివృష్టి అనావృష్టి వల్ల వరుస కరువులతో అల్లాడి పోతున్న ఎపి రైతాంగానికి కృష్ణా జలాల పున:పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ గోరుచుట్టు మీద రోకలి పోటులా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర మంత్రి మండలి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, శ్రీరాములు, లింగమయ్య, రమణ, పద్మావతి, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, కుళ్లాయ్‌స్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శిచిన్నప్ప య ఆదవ్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు చంద్ర, నాగరాజు, నాయకులు ఆనంద్, వీరన్న, రమణయ్య, పార్వతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన వివిధ సంఘాల సభ్యులు

సూర్య సిద్ధాంతం అన్ని పంచాంగ సిద్ధాంతాలకూ మూలం

ధర్మవరం టౌన్; అక్టోబర్ 25 ప్రభాతవార్త

ధర్మవరం నిరయణ గణిత నివేదికను ఆవిష్కరిస్తున్న మండలి సభ్యులు

అన్ని పంచాంగ గణిత సిద్ధాంతాలకు సూర్య సిద్ధాంతం మూలమని ప్రముఖ జ్యోతిష పండితుడు యోగేశ్వర్ తెలిపారు. ఈ నెల 29న సంభవించే చంద్ర గ్రహణం సందర్భంగా సాంస్కృతిక మండలిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ధర్మవరం నిరయణ గణిత నివేదికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాంగ కర్తలు పూర్వ పద్ధతిలో బీజ సంస్కారం చేయకపోవడం వల్ల తిథి, నక్షత్ర, కరణ,యోగం, పండుగల నిర్ణయ సమయాల్లో వ్యత్యాసాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారం సూర్య సిద్ధాంతాన్ని అనుసరించడమేనని ఆయన తెలిపారు. గ్రహణ గణితం చేయడంవల్ల సరైన పంచాంగ పద్ధతి లభిస్తుందని ఆయన తెలిపారు. సూర్య సిద్ధాంతం చెప్పినట్లుగా ఏ తిథి అంత్యకాలం గ్రహణం మధ్యకాలం అవుతుందో ఆ తిథి గణితమే సరైనదని తెలుసుకోవచ్చన్నారు. దాన్ని నిరూపించడానికి భారత ప్రభుత్వ ఆమోదిత శాస్త్రీయ ధృక్ సిద్ధాంత గణితరిత్యా ధర్మవరంకు నిరయణ గణితం రూపొందించినట్లు తెలిపారు. సూర్య పంచాగాల్లో ఉన్న సమయ వ్యత్యాసాల సమస్య పరిష్కారానికి సూర్య సిద్ధాంతాన్ని అనుసరరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సోలిగాళ్ళ వెంకటేసులు, సత్రసాల ప్రసన్నకుమార్, బాలం ఆదిశేషయ్య, దుస్సా క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చెంత తప్పిపోయిన బాలుడు

బత్తలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌లో వున్న తప్పిపోయిన బాలుడు

ఒంటరిగా రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతున్న బాలుడు పోలీసుల చెంతకు చేరాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుధవారం బత్తలపల్లి పోలీస్‌స్టేషన్ దగ్గర్లో రోడ్డున్నెంట బాలుడు నడుచుకుంటూ వెళుతున్నాడన్నారు. ఇది గమనించి సిబ్బంది బాలుడిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించారు. బాలుడి పేరు ఇమ్రాన్ అని, తండ్రిపేరు నౌషాద్, తల్లిపేరు నూర్జాన్ వయస్సు 5సంవత్సరాలు అని ఊరిపేరు మాత్రం చెప్పడములేదన్నారు. ఎవరైనా గుర్తించి బాలుడి వివరాలు తెలియజేయగలరని పోలీసులు కోరారు.

మండలంలో మొబైల్ ఆధార్ క్యాంపులు

బత్తలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండలంలో నాలుగురోజుల పాటు మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సాయిమనోహర్ తెలిపారు. బుధవారం ఆయన ఎంపిడిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మొబైల్ ఆధార్ క్యాంపు వారోత్సవాలలో భాగంగా ఈనెల 25న తంభాపురం, సంజీవపురం, 26న అప్పరాశ్చెరువు, పోట్లమర్రి, బత్తలపల్లి, 27న డి.చెర్లోపల్లి, రామాపురం, మాల్యవంతం, 28న దంపెట్ల, సంజీవపురం, ఈదుల ముష్టరు సచివాలయాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆయా సచివాలయాల పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆముదం పంటలో పంటకోత ప్రయోగాలు

బత్తలపలిన, అక్టోబర్ 25 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండలంలో ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన ఆముదం పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. బుధవారం మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో రైతు రాంమోహన్‌కు చెందిన 11.3ఏ సర్వే నెంబరులో 10ఇంటు10 నిష్పత్తిలో నిర్వహించగా మొదటి విడతదిగుబడిలో .1.400 గ్రాముల దిగుబడి వచ్చినట్ల ఏఎస్ఓ కేఎల్ఎన్ శర్మ తెలిపారు. అదేవిధంగా శ్రీనివాసులుకు చెందిన 18.4 సర్వేనెంబరులో రెండవ విడత తిగుబడి0.350 గ్రాముల దిగుబడి వచ్చిందన్నారు. ఈ ప్రయోగాలను ధర్మవరం రెవెన్యూ డివిజనల్ ఉపగణాంకాల అధికారి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రయోగాలలో విహెచ్ఏ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిధులతో బోర్‌వేసి నీటి ట్యాంకు ఏర్పాటుకు చర్యలు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

బోరు వేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ నిధులు 1.5 లక్షల రూపాయలతో పట్టణంలోని 8వ వార్డు ప్రజల నీటి అవసరాలను తీర్చడానికిగాను బోరు వేయించి నీటి ట్యాంకును ఏర్పాటు చేసే పనులు బుధవారం మేజర్ గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యురాలు కురుబ మాధవి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వార్డు పరిధిలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి నిధులు కేటాయించారన్నారు. ముక్కర రాము ఇంటివద్ద బోరు వేయించడం జరిగిందని త్వరలోనే ట్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, నాయకులు ప్యారం కేశవానంద, నిమ్మల ప్రసాద్, వడ్డే శివ శంకరయ్య, వడ్డే లాలుస్వామి, కురుబ రమేష్, బాలాజీ, మాల ఎర్రిస్వామి, ఉట్టి రాము, అనీల్, వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు పాల్గొన్నారు.

అమరావతి రైతుల ఆందోళనలు వృథాకావు

అగళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : అమరావతి రైతులు రాజధాని కోసం 33వేల ఎకరాల భూములు ఇచ్చి ఆంధ్రప్రదేశ్‌కు ఒక అందమైన రాజధానిని నిర్మిస్తారని, దానికి ప్రధానినరేంద్రమోదీ అప్పటిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ నదుల నీళ్లు, వివిధ చోట్ల మట్టిని తెచ్చి పూజలు నిర్వహించి రాజధాని పనులను ప్రారంభించారని జిల్లా రైతు సంఘం మెంబర్ కల్లప్ప తెలిపారు. వైఎస్ఆర్‌సిపి ముఖ్యమంత్రి జగన్ అమరావతి రాజధాని వద్దని మూడు రాజధానులు ముద్దని శాసన, న్యాయ, పరిపాలన రాజధానిగా విభజన చేసుకుని విశాఖపట్నం, కర్నూలు, గుంటూరు అని ఊరు వాడ ప్రచారం చేస్తున్నారని, డిసెంబర్ నెలలో ఇవి రెండూ కాదని ఏకంగా విశాఖపట్నానికి రాజధానిని మారుస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం ఏంటన్నారు. మహిళలు సంవత్సరాల కొలది అమరావతి రాజదాని కావాలని నిరసనలు, పోరాటాలు, ఉద్యమాలు, ధర్నాలు చేస్తున్నారని వారి ఉద్యమాలు వృథాగా పోవని కల్లప్ప తెలిపారు. దసరా పండుగ సందర్భంగా రాజధాని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికైనా అమరావతి రాజధానిగా ఉంటుందని కల్లప్ప ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏపి హేట్స్ జగన్..

జగన్ ముఖ్య మంత్రిగా వద్దనటానికి 100 కారణాలు

తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత



మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఏపి హెట్స్ జగన్.. ముఖ్యమంత్రిగా జగన్‌ను వద్దనడానికి 100 కారణాలు ఉన్నాయని తెలుగుదేశ ంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ కావాలంటున్నారు. ఇచ్చిన హామీలను, నెరవేర్చనందుకు మళ్లీ ముఖ్య మంత్రిగా జగన్ కావాలా, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇస్తానని చెప్పి ఇవ్వనందుకా..? మెగా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని మాట ఇచ్చి ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయనందుకా..? సంపూర్ణ మద్యపాన నిషేదం చేస్తానని మాటిచ్చి మోసం చేసినందుకా..? ఏపికి వచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లినందుకా, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసినందుకా..? రాష్ట్రానికి రాజధాని లేకుండా నాశనం చేసినందుకా..? రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా విస్మరించినందుకా..? అని సవిత ధ్వజమెత్తారు. జగన్ మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలో ఒక్క కారణమైనా ఉందా అని చెప్పాలని మంత్రులు ఎమ్మెల్యేలను నిలదీశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా 150 మందికిపైగా చనిపోయిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని నిజం గెలవాలని పేరుతో భువనేశ్వరి చేస్తున్న బస్సు యాత్రకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ గోవిందరెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అరుణ్‌కుమార్‌రెడ్డి, త్రివేంద్రనాయుడు, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మంజునాథ్, ఇక్బాల్, దాదు, నాగభూషణ, మంజునాథ్, రాజేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బిజేపి జిల్లా మహిళా మోర్చ కార్యదర్శిలుగా రాధమ్మ,మహాలక్ష్మిలు ఎంపిక

ధర్మవరం,అక్టోబర్ 25,ప్రభాతవార్త:

రాధమ్మ,మహాలక్ష్మి

శ్రీ సత్యసాయి జిల్లా మహిళా మోర్చ భాజాపా కార్యదర్శులుగా ధర్మవరం పట్టణంకు చెందిన మహా లక్ష్మి,రాధమ్మలను నియమించినట్లు ఈ పార్టీ జిల్లా అధ్యక్షులు మహాలక్ష్మి తెలిపారు.గతంలో మహిళా మోర్చ విభాగంలో పనిచేయడం వల్ల వీరిరువురికి ఈ భాధ్యత అప్పగించడం జరిగిందని ఓ ప్రకటనలో తోలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.మా ఈ బాధ్యతలు రావడానికి సహకరించిన బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు,అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి.జింకా చంద్రశేఖర్,గుండా పుల్లయ్య,సహకరించిన నాయకులకు, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

టూ టౌన్ పిఐగా అశోక్ కుమార్ బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ

ధర్మవరం,అక్టోబర్ 25,ప్రభాతవార్త:

పట్టణ టూ టౌన్ పిఐగా అశోక్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలను చేపట్టాడం .రిగింది.గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ రాజా బదిలీపై కడపకు వెళ్ళారు.అప్పటి నుండి వన్ టౌన్ పిఐ సుబ్రహ్మణ్యం ఇంచార్జ్ బాధ్యతులు కొనసాగిస్తున్న క్రమంలో బదిలీలపై ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో గల గంగవరం నుంచి అశోక్ కుమార్‌ను బదిలిపై ధర్మవరం టూ టౌన్ సిఐగా బాధ్యతలు చెప్పారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరన నూతన సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సహాయ సహకారాలు లేనిదే ఏది కూడా సాధ్యము కాదని,ప్రజలందరూ సహకరించినప్పుడే విజయం చేకురుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తి యేక్క సమస్యలకు పరిష్కారాన్ని అందించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు.మట్కా,జూదం,బాల్యవివాహాలు,అసాంఘిక కార్యకలాపాలు, ట్రాఫిక్కులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని వారు తెలిపారు.

విద్యుత్ ఘాతంతో గాయపడిన యువకుడు మృతి

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మృతి చెందిన సులేమాన్ (ఫైల్‌ఫోటో)

విద్యుత్ ఘాతంతో తీవ్రంగా గాయపడిన ఉరవకొండకు చెందిన యువకుడు సులేమాన్ (20) కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఈనెల 19వ తేదీన పట్టణంలోని రాయంపల్లి రోడ్డు లేఅవుట్‌లోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించుకొంటున్న తమ ఇంటిపైగల ఇనుప కడ్డీలు తొలగిస్తున్న సమయంలో మిద్దెపై నుంచి వెళ్లిన హై ఓల్టేజ్ 33కేవీ విద్యుత్ తీగలకు కడ్డీలు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం 80శాతం గాయాలపాలైన అతన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రి, ఆపై కర్నూల్ ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తల్లిదండ్రులు కమిల్ హుసేన్, మెహరూన్‌లది ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం కాగా దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఇక్కడికి వలస వచ్చి జీవిస్తున్నట్లు తెలిసింది. కమిల్‌హుసేన్ బీబీజైనబ్బీ దర్గా ఆవరణంలోని నూరానీ మజీద్‌లో ఇమామ్‌గా పనిచేస్తున్నాడని సమాచారం. ఆయనకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు సంతానమని విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సులేమాన్ రెండో కొడుకుకాగా అతను పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

నేడు కనకదాసు విగ్రహ ప్రతిష్ట

రామగిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో గురువారం కనకదాసు విగ్రహదాసు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరగనున్నట్లు కురుబ సంఘం నాయకులు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. బుధవారం గణపతి ప్రార్థనతో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. గురువారం ఉదయం విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని ఈ కార్యక్రమానికి పలువురు కురుబ ముఖ్యనాయకులతోపాటు ఆ సంఘం నాయకులు హాజర్థవుతారన్నారు. ఈ కార్యక్రమానికి కురుబ కులస్తులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

27న టీడీపీ తాలూకా విస్తృత స్థాయి సమావేశం

మడకశిర టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబుల ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం టీడీపీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెలీ ్స మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విలేకరుల సమావేశంలో తెలిపారు. 27వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని యాదవ కళ్యాణ మండలంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని గ్రామాల కమిటీల సభ్యులు అనుబంధ కమిటీల సభ్యులు అందరు కలిసికట్టుగా హాజరై విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వైఎస్ హోసకోటె గ్రామపంచాయితీ నూతన అధ్యక్షుడిగా షానావాజ్ ఎన్నిక

పావగడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



వన్ హోసకోటె గ్రామ పంచాయితీకి ఎన్నికైన నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షురాలు

పావగడ తాలూకాలోని వైఎన్ హోసకోటె గ్రామ పంచాయితీ రెండు అవధికి జెడిఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన ష్యూనవాజ్ గ్రామ పంచాయితీ అధ్యక్షునిగాను, శోభ గంగాధర్ ఉపాధ్యక్షురాలుగాను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహశీల్దార్ వరదరాజులు తెలిపారు.గ్రామపంచాయితీలో మొత్తం32మంది వార్డు మెంబర్లు ఉన్నారు. అధ్యక్ష స్థానానికి ష్యూనవాజ్, జికె.కేశవమూర్తి నామినేషన్లు వేయగా 22 ఓట్లు జికె.కేశవమూర్తి 10 ఓట్లు పడటంతో 12 ఓట్లు తేడాతో షానవాజ్ విజయం సాధించారు. శోభ గంగాధర్, అక్షర యోగేష్‌లు ఉపాధ్యక్ష స్థానానికి నామినేషన్ వేయగా శోభ గంగాధర్‌కు 21 ఓట్లు, అక్షర యోగేష్‌కు 11 ఓట్లు రావడంతో 10 ఓ ట్ల తేడాతో శోభ గంగాధర్ విజయం సాధించినట్లు తెలిపారు. గ్రామ పంచాయితీ జెడిఎస్ పార్టీ కైవసం కావడంతో జెడిఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అనాథ ఆశ్రమంలో వస్త్ర దానం చేసిన తెలంగాణ ఫైర్ ఆఫీసర్

వస్త్రదానం చేస్తున్న దృశ్యం

ధర్మవరం,అక్టోబర్ 25, ప్రభాతవార్త: తెలంగాణా ప్రాంతానికి చెందిన హైదరాబాద్ ఫైర్ ఆఫిషర్ కె.వెంకట నాగేంద్ర, కె.లవణ్య దంపతులు తమ కుమారుడు కె,వెంకట సాయి సాత్విక్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ధర్మవరం మండలం గోట్లూరు ఆనాథ ఆశ్రమంలో వృద్ధులకు వస్త్ర దానంగా చీరలు అందజేశారు.అదేవిధంగా కోన్నివంట సరుకులు బియ్యం ప్యాకెట్,దసరా కానుకగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మణికంత ఖాధీ గ్రామోద్యోగ్ నిర్వహకులు వై.రఘునాథ్,వై.నాగరత్నమ్మ దంపతులు పాల్గొన్నారు.చిన్నారి సాయి సాత్విక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దాతలకు ఆశ్రమం ఫౌండర్ ఎల్.పి.చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

తొమ్మిదిన్నర గంటల్లో 10 ఎకరాల్లో గుంటక పాసిన యువరైతు..!

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గుంటక పాసిన యువరైతు బండప్ప తదితరులు

పట్టణానికి చెందిన యువరైతు బండప్ప కేవలం 9.30 గంటల వ్యవధిలోనే 10 ఎకరాల మిరప పొలంలో గుంటక పాసి అందరితో షహబాష్ అనిపించుకున్నాడు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన కొమ్మే పక్కీరప్పకు చెందిన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డువద్ద హంద్రీనీవా నీటితో సాగులోవున్న మిరప పొలంలో ఒక కాడి ఎద్దులతో తెల్లవారుజామున 4 గంటల నుండి మధ్యాన్నం 1.30 గంటల సమయానికే 10 ఎకరాల్లో గుంటకపాసి (సాళ్ల మధ్యలో కలుపు తొలగింపు) రికార్డు సృష్టించారు. సాధారణంగా ఒక కాడి ఎద్దులతో ఒక రోజుకు 3 ఎకరాల్లో మాత్రమే గుంటకు పాయడం జరుగుతుందని అలాంటిది కేవలం 9.30 గంటల సమయంలోనే 10 ఎకరాల్లో గుంటకు పాయడం అరుదైన విషయమన్నారు. దీంతో యువరైతు బండప్పను పొలం యజమాని, ఇతర రైతులు అభినందించి ఊరేగించారు.

ఏపీకు మళ్లీ జగనే ఎందుకు సీయం కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశంలో రూరల్ అధ్యక్షుడు బోయ సుంకన్న

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సమావేశంలో పాల్గొన్న రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, పెన్నహోబిళం దేవస్థానం మాజీ చైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు

నవంబర్ 1వ తేదీ నుండి 50 రోజుల పాటు కొనసాగే ఏపీకు మళ్లీ జగనే ఎందుకు సీయం కావాలి అనే కార్యక్ర మాన్ని విజయవం తం చేద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు బోయ సుంకన్న పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక వైఎస్సా ర్సీపీ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పెన్నహోబిళం దేవస్థానం అభివృద్ధి కమిటీ మాజీ చైర్మెన్ యం.అశోక్‌కుమార్‌తో కలిసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధి, ప్రయోజనాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. ప్రతిపక్ష నేతగా చేపట్టిన పాదయాత్రతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99శాతం హామీలను నెరవేర్చిన విషయాన్ని వివరించాలన్నారు. అదే సమయంలో ప్రతిపక్ష నేత అవినీతి అక్రమాలు జైలుకు వెళ్లడానికి కారణాలను వివరించి చంద్రబాబు అరెస్టును అడ్డుపెట్టుకొని సానుభూతి పొందడానికి టీడీపీ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి వడ్డే భీమేష్‌బాబు, లత్తవరం సర ్పంచ్ పాలడుగు వంశీకృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు వెలిగొండ దేవా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లప్ప, సోషల్ మీడియా కో కన్వీనర్ ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో వైకాపా పార్టీలోకి చేరిన న్యాయవాది అశ్వత్ నారాయణ

మడకశిర టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

న్యాయవాది అశ్వత్ నారాయణకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన న్యాయవాది అశ్వత్‌నారాయణ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైకాపాలోకి చేరారు. తిరుపతిలోని వైకాపా కార్యాలయంలో బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి న్యాయవాది అశ్వత్ నారాయణకు వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మడకశిర నియోజకవర్గ నేతాలతో మాట్లాడుతూ. సమన్వయంతో పనిచేస్తూ వైకాపాఅభ్యర్థి గెలుపుకోసం కృషిచేయాలని సూచించారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నేతలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని న్యాయవాది అశ్వత్ నారాయణకు సూచించారు. గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా గెలుపుకు కృషిచేయాలని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేకంగాఈ నియోజకవర్గంపై దృష్టిసారించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఇకపై ప్రజల్లో మమేకమై పార్టీ పటిష్టతకు కృషి చేడానికి సామూహికంగా పని చేయడానికి ఈ చేరిక ఎంతో ఉపయోగపడుతుందని వైసీపీకి చెందిన కొంత మంది భావిస్తున్నారు. ఈచేరిక సందర్భంగా మడకశిరనియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌బాబుతోకూడా కలసి ఆశీస్సులు తీసుకొని పార్టీలోకి అశ్వత్ నారాయణ అడుగు పెట్టడం జరిగిందని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో మడకశిరకు చెందిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు వైఎన్.రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, అమరాపురం సర్పంచు వాగేష్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ ఏసి ఓడిపోయిన అశ్వత్‌నారాయణకు నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన కలిగినఉన్న నేపథ్యంలో ఇతనిచేరిక వైకాపాకు బలం చేకూరుతుందని ఆపార్టీ శ్రేణులు భావిస్తున్నారు. న్యాయవాది అశ్వత్ నారాయణ మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి వైకాపా పార్టీలోకి నన్ను ఆహ్వానించి ఆదరించిన నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డికి, నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌బాబుకు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. మీలో ఒకడిగా నన్ను అభిమానించి ఆదరించాలని ఆయన కోరారు.

పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

గుడిబండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచు కరుణాకర్‌గౌడ్

గుడిబండ మండల సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని యువతకు బుధవారం క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి భూతరాజు, సర్పంచు కరుణాకర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అలాగే గురువారం క్రికెట్‌టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తదనందరం కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ. సబ్ ఇన్స్‌పెక్టర్

03ATP25.qxd:03ATP25.qxd 26/10/23 10:36 PM Page 1

జరిగింది వాత్యే !

-ఈ ఘటనలో ఎంత మంది నిందితులు..అసలు ఏమి జరిగింది..?

-సంఘటనపై పోలీసుల విచారణ

నార్పల రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మృతి చెందిన నారాయణస్వామి

నార్పల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి అంబేద్కర్ కాలనీ లోని రామస్వామి పక్కన నివాసం వుంటున్న సిద్దవటం (ఉల్లక్కి) నారాయణస్వామి (32) అనే యువకుడు మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నందున పోలీసులు ఈ సంఘటనకు సంబంధించి పలువురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. దసరా పండుగ మరుసటిరోజు సిద్దవటం (ఉల్లక్కి) నారాయణస్వామి తన స్నేహితులతో కలిసి పెద్దమ్మమడుగు సమీపంలోని తాటిచెట్లు, మామిడితోటలో డిన్నర్ ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో భాగంగా స్నేహితులు అతిగా మద్యం సేవించి గోడవపడ్డారు. ఈ గోడవలో నారాయణస్వామి తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మృతుని తమ్ముడు జయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనలో ఎంత మంది నిందితులు వున్నారు, అసలు ఏమి జరిగింది అనే విషయాలపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై శింగనమల సిఐ అస్రార్‌బాష, నార్పల ఎస్ఐ రాజ శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ అందిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేశామని తెలిపారు. త్వరలోనే హత్యకేసుకు సంబంధించి వివరాలు వెల్లడిస్తామన్నారు. విచారణ పూర్తికాగానే నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు అప్పగిస్తామన్నారు. మృతుడు నారాయణస్వామి మృతదేహానికి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పోసుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించగా బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

అర్చకుల సమస్యలపై వినతి

జ్వాలాపురం శ్రీకాంత్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమస్యలపై దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్‌కు అర్చక సమాఖ్య ప్రతినిధులు వినతిపత్రం అందచేశారు. అర్చకులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి ఆయనకు కూలంకషంగా వివరించగా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయయాత్ర కేవలం ఓట్ల కోసమే

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సామాజిక న్యాయం పేరుతో మరొక్కసారి రాష్ట్ర ప్రజలను మోసంచేయడానికి బస్సు యాత్ర పేరుతో ముందుకొస్తోందని, ఎస్సి, ఎస్టి, బిసిలను ఓట్ల కోసం వాడుకుంటున్నారే తప్పా ఉన్నతమైన పదవులు మాత్రం ఒకే సామాజిక వర్గానికి ఇచ్చి నిధులు లేని కార్పోరేషన్లను మాత్రం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు ఇచ్చారని జనసేన మహిళా నాయకురాలు శశిరేఖ మండిపడ్డారు. ఎస్సిలకు సంబంధించి విదేశీ విద్య పథకం ఏమైందని, భూములు లేని దళితులకు భూ పంపిణీ పథకం ఏమైందన్నారు. వైసిపి ప్రభుత్వం సామాజిక న్యాయయాత్ర పేరుతో బస్సుయాత్ర చేయడానికి కనీసం అర్హత కూడా లేదన్నారు. ఎస్సి, ఎస్టి, బిసిలకు ఏమి చేయని వైసిపి ప్రభుత్వం ధైర్యంగా ముందుకు రాలేక బస్సుయాత్ర పేరుతో రోడ్లపైకి వస్తోందన్నారు. జగన్‌రెడ్డి రోడ్లపైకి రావాలంటే పరదాల మధ్య వస్తున్నారు, వైసిపి ఎమ్మెల్యేలు గడపగడపకు అని ప్రజల మధ్య కొస్తే ఎక్కడికక్కడ ప్రజలు నిలదీశారు. ఈ వైసిపి ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనే పదానికి విలువలేదన్నారు. రా ష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఉపాధి అవకాశాలు లేక గ్రామీణ ప్రాంత కుటుంబాలన్నీ ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. వర్షాలు సరిగా లేక పంటలన్నీ ఎండిపోయి రైతులు ఆత్మహత్య శరణ్యమని బాధపడుతూ వుంటే వారిని ఆదుకునే ప్రయత్నాలు చేయకుండా రాష్ట్రంలో షికారుకెళుతున్నట్లు వైసిపి నాయకులు యాత్రకు వెళుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం చేయాలని, ఆదుకోవాలని లేని పక్షంలో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు.

నేటి నుండి రైతుల జాబితాపై సోషల్ ఆడిట్

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల జాబితాపై గురువారం నుండి సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ పంట నమోదు చేసుకున్న రైతుల ఈకెవైసి చేయడం జరిగిందని ఇప్పటి వరకు జిల్లాలో 4 లక్షల హెక్టార్లకు గాను 4.01 హెక్టార్ అంటే వంద శాతం వరకు పంట నమోదు పూర్తి అయిందన్నారు. అలాగే మొత్తం 2.72 లక్షల మంది రైతులకు గాను ఇప్పటి వరకు 2.66 లక్షల మంది రైతులకు అంటే 98 శాతం రైతుల ఈకెవైసి పూర్తి చేశామన్నారు. ఈ పంట నమోదు మార్గదర్శకాలు ప్రకారం ఈ పంట నమోదు పూర్తయిన తరువాత సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించాలని ఆదేశించామని దీని అనుగుణంగా నేటి నుండి ఈ నెల 29వతేదీ వరకు ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదు చేసుకుని ఈకెవైసి చేసుకున్న రైతుల యొక్క జాబితాను ప్రదర్శిస్తామన్నారు. సదరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతు యొక్క వివరాలు తెలియచేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ పంట నమోదు జాబితాలో రైతుల యొక్క పేరు వారి యొక్క విస్తీర్ణం పంటను సరిచూసుకుని ఏదైనా ఫిర్యాదు వున్న యెడల సంబంధించిన రైతు భరోసా కేంద్రం సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ నెల 30వతేదీన ముసాయిదా జాబితా ప్రదర్శిస్తామన్నారు.

29న తిరుపతిలో ఏపి రెడ్డి సంఘం 5వ వార్షికోత్సవ వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఈ నెల 29వతేదీ ఆదివారం తిరుపతి రెడ్డి భవనంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం కార్యాలయంలో 5వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వా ్యప్తంగా వున్న 70 లక్షల మంది రెడ్డ ఐక్యత కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాల్లో రెడ్ల ఐక్యత సభలు, గ్రామ స్థాయిలో రెడ్ల ఐక్య చైతన్య యాత్రలు నిర్వహించడం జరిగిందన్నారు. రెడ్ల హక్కుల సాధనలో భాగంగా విద్య, ఉద్యోగాల్లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు కల్పించాలని, రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, రెడ్లలో కూడా ఆర్థికంగా వెనుకబడిన మహిళలందరికి ఆర్థిక సాయం ఇవ్వాలని, రైతులు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని సాధించామన్నారు. రెడ్లపై అన్యాయంగా పెట్టే ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులకు వ్యతిరేకంగా పోరాడుతూ బాధితులకు అండగా నిలిచామని, సంఘం ఆధ్వర్యంలో కొంత మంది పేద రెడ్డి విద్యార్థులు, మహిళలకు సహాయం చేయడం దాతల సహకారంతో వారికి ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి రెడ్ల ఐక్యతకు, హక్కుల సాధన కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

వైసీపీ నేతలతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జగన్న ప్రభుత్వం చేసిన మేలును తెలియజేసేందుకు నిర్వహిస్తున్న సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేద్దామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద సామాజిక సాధికారిక బస్సు యాత్ర ఏర్పాట్లను వైసీపీ నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న వైకాపా నేతలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమై బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సుయాత్రకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రి గుమ్మనూరు జయరామ్, మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి నందిగాం సురేష్, ఎమ్మెల్యే అనీల్‌కుమార్ యాదవ్, ఎంపి తలారి రంగయ్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు హాజరు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అందరికి మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం

-మైనార్టీ సీనియర్ నాయకులు, వైసిపి కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రా ష్ట్రంలోని ప్రతి ఒక్కరికి పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మైనార్టీ సీనియర్ నాయకులు, 2వవార్డు వైసిపి కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్ బాష అన్నారు. పట్టణంలోని నూతన కూరగాయలమార్కెట్ ఎదురుగా వున్న వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధ వారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార య్రక్రమాన్ని ఆయన పరిశీలించారు. స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి

మందులను పరిశీలిస్తున్న ఫయాజ్‌బాష

ఆయన అక్కడి వైద్యులు, వైద్య సిబ్బంది, వివిధశాఖల సిబ్బంది, హెల్త్ క్యాంపుకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందిం చడంలో భాగంగా కోట్లాది రూపాయలను వ్యయం చేస్తూ ఒక్క పైసా ఖర్చు లేకుండా వారికి ఉచితంగా వైద్యపరీక్షలు, నాణ్యమైన మందులు అందచేస్తోందన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపుల వల్ల పేదలకు ఖర్చు లేకుండా మెరుగైన వైద్య సదుపాయం అందిం చినట్లు అవుతుంద న్నారు. నిష్ణాతులైన ప్రత్యేక వైద్యులు ఈ హెల్త్ క్యాంప ్లలకు వచ్చి హాజరయ్యే రోగులను పరిశీలించి ఉచితంగా వారికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందచేయడమే కాకుండా అవసరమైన వారికి శస్త్రచికిత్సలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహించడానికి రోగులను ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

రోగులను పరిశీలిస్తున్న ఫయాజ్‌బాష

ఘనంగా జ్యోతుల మహోత్సవం

శ్రీచౌడేశ్వరి అమ్మవారి జ్యోతులు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని కోనరోడ్డులో వున్న శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయం సమీపంలో భక్తులు జ్యోతుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని, ఉత్సవాలు ముగింపు అనంతరం బుధవారం శ్రీచౌడేశ ్వరిదేవి జ్యోతుల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున కొండకింద రామస్వామి గుడి సమీపంలోని దేవరకట్ట వద్ద తొగటవీరక్షత్రియ సంఘం సభ్యులు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. 5 జ్యోతులను వెలిగించి భక్తి గీతాలతో నృత్యం చేస్తూ శ్రీమార్కండేయస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో జ్యోతులతో భక్తులు అగ్నిగుండంలోకి ప్రవేశించారు. ఆర్యవైశ్యుల వీధిలోని పెద్దమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మెయిన్‌బజార్, చెన్నకేశవస్వామి ఆలయం, లాలెప్పకాలనీ మీదుగా కోన రోడ్డులో వున్న శ్రీచౌడేశ ్వరిదేవి ఆలయం వరకు ఈ జ్యోతుల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ జ్యోతుల మహోత్సవంలో భక్తుల వేషధారణ పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. చాగంటి చౌడమ్మ అమ్మవారు గ్రామంలో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

యాడికి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వైఎస్ఆర్ బీమాసాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పెద్దపేట గ్రామంలో దూదేకుల సిద్దిక్‌బాష అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సిద్దిబాష భార్య దూదేకుల చాంద్‌బేగంకు వైఎస్ఆర్ బీమాలో భాగంగా తక్షణ సహాయం కింద బుధవారం 10 వేల రూపాయల నగదును అందచేసినట్లు యాడికి-2 సచివాలయం కార్యదర్శి హాజివలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ సహాయకులు అనిత, వాలంటీర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

యాడికి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం బెంగుళూరు శంకర ఆసుపత్రి వైద్యుల సహకారంతో రాయలచెరువు లయన్స్‌క్లబ్, లియోక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, ఇస్మాయిల్ తెలిపారు. వివిధ కంటి జబ్బులతో బాధపడే వృద్ధులు, కంటి శుక్లాలు కలిగిన వారు తమ ఆధార్‌కార్డుతో ఈ వైద్యశిబిరానికి హాజరు కావాలని వారు తెలిపారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రామ సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల గుండెల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జఫున్‌మోహన్‌రెడ్డి సుస్థితర స్థానాన్ని సంపాదించు కున్నారని, దేశ చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో సంక్షేమ పాలన రాష్ట్రంలో జరుగు తోందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. బుధవారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో ఎమ్మెల్యే జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, తరిమెల భాస్కర్‌రెడ్డి, జలాలపురం శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ సర్పంచు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి



సభా ప్రాంగణం వద్ద వైసీపీ నేతలు

శింగనమల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మశ్రీరామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం వారు బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో నిర్వహించనున్న సామాజిక బస్సు యాత్ర బహిరంగ సభను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేడు జరగబోయే సామాజిక బస్సు యాత్రకు మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమై, బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వైకాపా రైతు సంఘం నేతలు ఎన్‌వి.నారాయణ, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, సర్పంచు వెంకటరాముడు, చెన్నకేశవులు యాదవ్, కల్లుమడి కొండయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

నంబులపూలకుంట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో ఉన్న నడింబొట్టు వద్ద శ్రీవశిష్ఠాశ్రమ శ్రీలలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతులు శ్రీ స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో శ్రీవైకుంఠ నారాయణస్వామి దేవాలయం నిర్మాణంకు భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ వారి సహకారంతో సిఎస్ఆర్ నిధులతో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన తలపెట్టిన ఈ భూమిపూజ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డితో పాటు వైసిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎంపిపి రాము, వైసిపి యువనేత బాలకృష్ణనాయుడులు, ఎంపిడిఓ ఆదినారాయణ, వైస్ ఎంపిపి కేశవరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ భయ్యారెడ్డి, వైసిపి నాయకులు సియం రామచంద్రారెడ్డి, సియం సాంబశివారెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు కచేటీ రామ్మోహన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళల కబడ్డి జట్టులో స్థానం పొందిన పిడి సుహాసినీ

నంబులపూలకుంట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

పిడి సుహాసిని ఫైల్‌ఫోటో

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2023-24 సంవత్సరానికి గాను మన దేశ రాజధాని ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో అక్టోబర్ 16 నుండి 20వ వరకు జరిగిన బహిళల కబడ్డీ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు జాతీయ స్థాయిలో 3వ స్థానంలో ఉంది. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల పరిధిలోని టిఎన్‌పల్లిలో జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో పిడిగా విధులు నిర్వహిస్తున్న బి. సుహాసినీ జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ కబడ్డీ జట్టులో స్థానం పొంది నందుకు మండల ఎంఈఓలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి, హెడ్‌మాస్టర్ మురళిలు పిడి సుహాసినీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వైభవంగా శ్రీవారి గరుడోత్సవం

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గరుడవాహనంపై స్వామివారికి హారతిపడుతున్న దృశ్యం

పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహో ్మత్సవాల్లో భాగంగా స్వామివారి గరుడోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు మురళీస్వామి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి గరుడవాహనంపై పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడోత్సవం కావడంతో పట్టణం నుండేకాకుండా పరిసర గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

రూరల్ మండల తహశీల్దార్‌గా విజయలక్ష్మి

తహశీల్దార్ విజయలక్ష్మికి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అర్బన్ తహశీల్దార్ శ్రీధరమూర్తి,డిటీలు,సిబ్బంది.

అనంతపురం రూరల్, అక్టోబర్25 ప్రభాతవార్త

నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయలక్ష్మి

అనంత రూరల్ మండల నూతన తహ శీల్దార్‌గా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహశీల్దార్‌గా బాధ్య తలు స్వీకరించిన విజయలక్ష్మికి అర్బన్ తహ శీల్దార్ శ్రీధరమూర్తి,డిటీలు రాజా, దివాకర్‌రెడ్డి, శ్రీనివాసులు,విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ కార్యాలయంలోని అధికారులందరిని కలుపుకుని నిత్యం మండలంలోని ప్రజలకు,రైతులకు అందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికీ అప్పుడు పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ఆమె అందుబాటులో ఉన్న రూరల్ డిటీ, సివిల్ సప్లై డిటీ,విఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ గౌతమిని కలసి నూతన కార్యాలయం ఏర్పాటు పైన,ఇక్కడ డిటీ,ఆర్ఐ,సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌ల కొరత ఉందని తెలిసిందని ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకపోయి కార్యాలయానికి ఫుల్‌పిల్‌గా స్టాపును అందించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేయడం జరుగుతుందని ఎందుకంటే ఆక్కడ స్టాపును ఫుల్‌పిల్‌గా అందిస్తే నే కార్యకాలపాలు నిర్వహించడానికి సులువుగా ఉంటుందని ఆమె తెలిపారు.నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వికరించిన విజయలక్ష్మిని పలువురు రాజకీయ నాయకులు,స్టోర్ డీలర్లు,ఆమె ఛాంబర్‌లో మర్యాదపుర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సామాజిక న్యాయమా నీ చిరునామా ఎక్కడ..సిపిఎం

బుక్కరాయసముద్రం అక్టోబర్ 25 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలో అందరిని ద్రాక్ష పండులాగా సామాజిక న్యాయమని సిపిఎం ఆరోపణ చేశారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప,మండల కార్యదర్శి కుళ్ళాయప్ప,మండల నాయకులు నాగేంద్ర,నెట్టికంటి,పుల్లయ్య,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగ నల్లప్ప మాట్లడుతూ ఈ నెల 26 నుండి సామాజిక న్యాయం పేరుతో అధికార పార్టీ శింగనమల నియోజకవర్గంలో బస్సుయాత్ర నిర్వహిస్తున్నారు.సాయాజిక న్యాయం జగన్ ద్వారా మాత్రమే సాధ్యంమవుతుంది తిరిగి మమ్మల్ని గెలిపించండి అని చెబుతూ ఈ బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వీటికి సమాధానాలు చెప్పగలరా సిపిఎం జిల్లా కమిటి సవాల్ విసిరింది. సామాజిక న్యాయం అంటే ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు సంబందించి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి పంచాయితీరాజ్ చట్ట ప్రకారం 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించిన హక్కులను బాధ్యతలను నిర్వర్తిం చేందుకు ప్రజాస్వామ్యంగా ప్రజలు ఎన్నుకున్న వార్డు మెంబర్ల న

04ATP13.qxd:04ATP13.qxd 26/10/23 10:38 PM Page 1

అన్నివర్గాల అభ్యున్నతి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

- అభివృద్ధికి అంగవైకల్యం అడ్డుకాదు - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

వికలాంగుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్., సమవేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్.

పామిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనందించి వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురోడ్డు నందు ఎంపి నిధులు రూ.7లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వికలాంగుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి బుధవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందటానికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డుకాదని తెలియజేస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు. సమాజంలో అందరితో సమానంగా వికలాంగులు అభివృద్ధిని సాధించటానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి చెందటానికి అంగవైకల్యం అడ్డుకాదని పట్టుదలతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలువాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు చేయూతను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆకాక్షించారు. అంతకుముందు వికలాంగులు ఎమ్మెల్యే వై.వెంట్రామి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సునీతాబాయి, సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐ క్రాంతికుమార్, వైసీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, మునగల రంగనాయకులు, తలారి నరశింహ, అనుంపల్లి సూరి, రామ్మోహన్‌రెడ్డి, రామచంద్ర, సురేంద్ర, నగేష్, సర్పంచులు మూలి నాగేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, వికలాంగుల సంక్షేమసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

మృతి చెందిన వాలంటీర్ గంగరాజు(ఫైల్), గంగరాజు కుటుంబసభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన వాలంటీర్ బూడ్సు గంగరాజు(26) కుటుంబానికి అన్ని విదాలా అండగా ఉంటామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అక్టోబర్ 3వ తేదీ కదిరి నుండి స్వగ్రామానికి వస్తూ గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో వాలంటీర్ గంగరాజు (26) తీవ్రంగా గాయపడి అసుపత్రిలో చికిత్స పొందు తూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బుధవారం వాలంటీర్ స్వగ్రామం మహమ్మదాబాద్ క్రాసింగ్ చేరుకుని గంగ రాజు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న గంగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పిన్నవయసులోనే సుస్మిత భర్తను కోల్పోవడం చాలాభాదకరం అన్నారు. గంగరాజును త్వరగా మరిచిపోయేందుకు ఆ కుటుంబాకి దేవుడి కొండంత మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుండి అందే పరిహారాన్ని త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొంత మేర ఆర్థిక సాయం అందచేసి అన్ని విదాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వాలంటీర్ గంగరాజు మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రూ 5 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి కుర్లి దామోదర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుమ్మల షామీర్‌బాష, అగ్రి బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, ఓడిసి టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, రైతు సంఘం నాయకులు మలక ఆశ ర్థరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జౌళి బాబా, డీలర్ శ్రీనివాసులు, మైనార్టీ అధ్యక్షులు బాబ్జాన్, నాయకులు దుర్గాప్రసాద్‌నాయక్, వీరాంజినేయులు, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు గజ్జల శ్రీనివాసరెడ్డి, జూనియర్ సహాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించండి

- విధుల్లో నిర్లక్ష్యం తగదు - ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, మట్కా, గ్యాంబ్లింగ్, అక్రమమద్యం, అక్రమఇసుక రవాణలను పూర్తిగా అరికట్టే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లాఎస్‌పి ఎస్.వి. మాధవరెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నెలవారి నేర సమీక్షలో భాగంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ, ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలన్నారు. పిటిషన్లను సత్వరం పరిష్కరించాలని, సిబ్బందిని యాక్టివ్ చేసి మఫ్టీలో తిప్పాలనిఆయా ప్రాంతాలో ఎవరు కొత్తవ్యక్తులు వచ్చారో సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. పోలీస్‌శాఖనుండి మంచిపేరు వచ్చేవిధంగా వ్యవహరించ లన్నారు. ఇటీవల పలు కేసుల్లో దోషులకు శిక్ష పడడం శుభపరిణామమని, తద్వారా పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. కావున సిబ్బంది కూడా విధి నిర్వహణలో భాగంగా నేరాల్లో పాలు పంచుకున్న వారు ఎవరైనా, ఎంతటి వారైనాసరే చట్టంద్వారా వారికి శిక్షపడేలా దర్యాప్తు చేయాలన్నారు. కేసులు కోర్టుల్లో వీగిపోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయడం మొదలుకొని ఎక్కడా కూడా అలసత్వ ప్రదర్శించకుండా కేసు పూర్తి చేయాలన్నారు. పలు కేసుల్లో కోర్టులు ఇస్తున్న తీర్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా తరువా కేసులలో ముందుకు సాగాలని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి బందో బస్తు వేసినప్పుడు సిబ్బంది ఉన్నారా? లేదా? అన్న విషయాలను పోలీసు అధికారులు గమనించాలన్నారు. గ్రామాల్లో కాటన్ సెర్చ్ తరచూ నిర్వహించాలని, పెండింగ్ కేసులు, యుఐ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మట్కా, ఎర్రచందనం, ఎన్‌డిపి కేసులను ప్రాధాన్యతగా పరిగణించి తగు చర్యలు ఉండాలని, ఫోక్సో కేసుల్లో ప్రొసిజర్ ల్యాప్స్ ఉండకూడదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లో దర్యాప్తు కేసు ఫైల్ నిర్వహణ, సాక్షులు, విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎష్‌డిపిఓలు వాసుదేవన్, కన్జక్షన్, శ్రీనివాసులు, పీరా, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి

బాధ్యతలు స్వీకరించిన సిఐ

హిందూపురం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ వలిబాష

హిందూపురం రెండవ పట్టణ సిఐగా బుధవారం వలిబాష బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఎస్ఐగా పనిచేస్తూ ఇటీవల సిఐగా వలిబాష పదోన్నతి పొందారు. అనంతరం అక్కడి నుండి హిందూపురం రెండవ పట్టణ సిఐగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదిలేదని నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన సిఐ వలిబాషకు పోలీసుస్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

సమర్థవంతంగా పని చేయండి

పుట్టపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

సమర్థ వంతంగా పని చేసి ప్రజల్లో మంచిపేరు తెచ్చుకోవాలని ఇటీవల హిందూపురం టూటౌన్, ధర్మవరం టూ టౌన్ సిఐలుగా బాధ్యతలు స్వీకరించి వలిబాషా, అశోక్‌లను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. బుధవారం ఎస్‌పి కార్యాలయంలోని ఎస్.పి. ఛాంబర్ నందు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి వారిని అభినందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

జిల్లా ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సిఐలు వలీబాషా, అశోక్‌లు

వివాహవేడుకల్లో సైతం బాబుతో నేను కార్యక్రమం

- మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో కుంటిమద్ది, చిన్నకొండాపురం తదితర గ్రామాలలో శ్రేయోభిలాషుల కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి పరిటాల సునీత బుధవారం టీడీపీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధువరులను ఆశీర్వదించి బాబుతో నేను పోస్టర్లను పంపిణీ చేశారు. నూతన వధూవరులకు కూడా పోస్టర్లను ఇచ్చి బాబు అక్రమ అరెస్టు రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు, అక్రమాల గురించి వివరించారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని మీరందరు ఆకాంక్షించాలని ఆమె తెలిపారు. ఆమె వెంట బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, మాజీ ఎంపిపి పరందామయాదవ్, మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, ఎంసి పల్లి మాజీ సర్పంచు ముత్యాలు, నాయకులు మాదాపురం శంకర్ పాల్గొన్నారు.

రేపు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

- పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు
- ప్రజా సమస్యలపై జనసేనలతో కలిసి పోరాడుతాం
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పట్టణంలోని కౌలేపల్లి వద్ద ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తు న్నట్లు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్ జ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై జనసేనతో కలిసి పోరాడుతామన్నారు. శుక్రవారం నిర్వహించే విస్తృత స్థాయి సమావేశంలో తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులతో ముందుగా నిర్వహించి అనంతరం భవిష్యత్తు కార్యచరణపై ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు అక్రమ అరెస్టు, నిరసన కార్యక్రమాలు, బాబుతో నేను, రైతాంగం పడుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. పవన్ కళాయణ్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక మంత్రులు ఇష్టాను సారంఘా విమర్శిలు చేయడం తగదన్నారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులను గౌరవిస్తామనా, అందరూ సమావేశానికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ వారిని కలవాలన్నారు. విస్తృత స్థాయి సమావేశంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, వారు పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరసన వ్యక్తం చేయాలన్నారు. ఈ కార్యకమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చినగానపల్లి సర్పంచు



వివాహ వేడుకకు హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమడగూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని చినగానపల్లి సర్పంచు ఆకలివారిపల్లి మస్తాన్‌రెడ్డి కుమారుడు హనుమంతరెడ్డి, అపర్ణల వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంతో పాటు తమ పంచాయతీలోని సమస్యలను మంత్రికి తెలియపరిచామని సర్పంచు సరస్వతీ శంకర్ తెలిపారు. అమడగూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచు మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

సాయిబాబా స్ఫూర్తితో మానసేవలో తరించండి

- బాబా జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

చీరలను పంపిణీ చేస్తున్న పల్లె

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

కలియుగ ప్రత్యక్షదైవం సత్యసాయిబాబా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవసేవలో తరలించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సూచించా రు. ఓడీచెరువు మండల వీరప్పగారిపల్లికి చెందిన సత్యసాయి భక్తుడు ఇడగుట్టు ఆంజనేయులు విజయదశమిని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి బాబా జన్మదినం సందర్భంగా బుధవారం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి సత్యసాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ సత్యసాయి అందరికి ప్రేమ పంచండి అందరికి సేవ చేయండి అని ధర్మసందేశాన్ని బోధిస్తూ ప్రజలకు తన సేవలను అందిచారన్నారు. కరువు జిల్లా అనంతపురంలోని ప్రతి గ్రామానికి తాగునీటి అందించి ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. జిల్లాలోనే కాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రంలో సైతం సాయిబాబా సేవలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. సత్య సాయి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వడ్డెర సాధికార కన్వీనర్ పల్లపు రవీంద్ర, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, టిడిపి నాయకులు రమణారెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ జాకీర్‌అహమ్మద్, బడిశం రామాంజినేయులు, సన్నగాళ్ల గంగాద్రి, శంకర, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, సంగాల శ్రీనివాసులు, చీమిడి సురేష్, తెలుగు యువత గంగాధర్, షమూన్, షానవాజ్, గండికోట ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష - ఎమ్మెల్యే

ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ,రోగులకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

శింగనమల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పేద ప్రజలకు ఉపయోగపడే మహత్తరమైన కార్యక్రమం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిభిరం అని ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కల్లుడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్యం కోసం వచ్చిన అవ్వా తాతలను పలకరించి వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం వారికి తగిన మందులు అందజేయాలని వైద్యులకు సూచించారు. దివంగత నేత వైఎస్ఆర్ ఒక అడుగు ముందుకు వేసి పేద వాడికి రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పథకం, 108, 104 సేవలను ప్రవేశ పెట్టారని అదే దృష్టితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి పేద ప్రజలు ఆరోగ్యం కోసం తపన పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి గర్భవతులకు , బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, తరిమెల భాస్కర్‌రెడ్డి, పి.జలాలపురం శ్రీకాంత్‌రెడ్డి, కల్లుమడి కొండయ్య, గ్రామ సర్పంచు, ఎంపిటిసిలు, డాక్టర్ ఫిర్దోషి, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ముఖ్యమంత్రి పెద్ద పీట

కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన హెచ్‌బిహెచ్ కమిటీ సమావేశంలో చైర్మన్ హోదాలో ఎ మ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య శాలలను కార్పోరేట్‌కు ధీటుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. కరోనా వంటి విపత్కార పరిస్థితుల్లో వైద్య సిబ్బంది అందించిన సేవలతో ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచామన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించి త్వరగా నిర్మాణపు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

రూరల్ మండల పరిధిలోని మొటుకుపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి వైద్యం, వైద్య సౌకర్యాలు కల్పించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కృష్ణరెడ్డి, ఎంపిడిఓ అంజినప్ప, మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, తహశీల్దారు సునీత, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైద్యాధికారులు ప్రమీళ, కావ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నీరివ్వలేం..పంటలు పెట్టుకోవద్దు..!

- పీఏబీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు - ప్రస్తుతం పీఏబీఆర్‌లో 2.2 టీఎంసీల నీరు నిలువ
- రైతులను చైతన్యపర్చేందుకు తహశీల్దార్‌తో చర్చలు

ఉరవకొండలో తహశీల్దార్ జి.హరిప్రసాద్‌తో సమావేశమైన పీఏబీఆర్ (హెచ్ఎల్‌సీ డివిజన్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు, మీడియతో మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పీఏబీఆర్ కుడి కాలువల కింద పంటలకు నీరివ్వలే మని నాన్ ఆయకట్టుదారులెవ్వరూ పంటలు పెట్టుకోవద్ద ని, ఎవరైనా అనధికారికంగా నీరు వాడుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని పీఏబీఆర్ (పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హెచ్ఎల్‌సీ డివిజన్) కె.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.హరిప్రసాద్‌తో సమావేశమై పీఏబీఆర్ పరిధిలోని గ్రామాల్లో టాంటాం ద్వారా ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించే అంశమై చర్చించారు. అనంతరం తనను కలిసిన విలేఖరులతో ఈఈ కె.శ్రీనివాసులు మాట్లాడారు. ప్రస్తుతం పీఏబీఆర్‌లో 2.2 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. గత 4,5 సంవత్సరాలుగా ఈ సమయానికి పీఏబీఆర్‌లో 5 టీఎంసీల దాకా నీరు నిల్వ ఉండేదని నవంబర్ నాటికి కనీసం 3.5 టీఎంసీలు ఉండేదన్నారు. పీఏబీఆర్ కుడి కాలువలో 112 కిలోమీటర్ల మేర నీటిని పారిచ్చి ద్వారా 49చెరువులుకు 1.5టీఎంసీలవరకు నీళ్లు ఇచ్చేవారమ న్నారు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, తుంగభద్ర డ్యాం నుండి హెచ్ఎల్‌సీ ద్వారా నీరు కూడా అనుకున్నంతమేర కాకుండా చాలాతక్కువ వచ్చిందన్నా రు. దీంతో ప్రస్తుతం డ్యాంలోవున్న 2.2 టీఎంసీల నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కాలువలకింద, బోర్లకింద పంటలువేసుకొని అప్పుడప్పు డూ అనధికారికంగా నీళ్లు వాడుకొంటున్నారన్నారు. నాన్ ఆయకట్టు పండించుకోవాలనుకునే వారు కచ్చితంగా తమ ఆలోచన మానుకోవాలన్నారు. ఇప్పుడు పంటలు పెట్టుకొని రేపుసాగునీరు కావాలనుకుంటే ఉండవన్నారు. నీటినిసాగునీటికి వాడుకుంటే తాగునీటికినీళ్లు కావాలను కుంటే చాలాఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. నవంబ ర్ 10నుండి తుంగభద్ర డ్యాం నుండి నీరు హెచ్ఎల్‌సీకు నిలిచిపోనుందని ఈక్రమంలో తాగునీటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని పీఏబీఆర్‌లోని నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సి ఉందన్నారు. నాన్ ఆయకట్టుదారులు పంటలు వేయకుండా సహకరించాలని సూచించారు. ఈ విషయమై రెవిన్యూ అధికారుల సహకరంతో గ్రామాల్లో టాంటాం వేయించడంతోపాటు వ్యవసాయశాఖ ద్వారా రైతులను అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుడి కాలువ డీఈఈ విశ్వనాథ్‌రెడ్డి, ఏఈఈ ఎల్.ఎల్.ఎన్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు గుర్తింపునిచ్చిన వైసీపీకి తోడుగా నిలుద్దాం

- మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

అనంతపురం సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్ర చరిత్ర లోనే ముస్లిం మైనార్టీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపును అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే నని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అమలుచేస్తున్న సామాజిక న్యాయ సాధికార బస్సు యాత్ర గురువారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో